303) నాట

ప॥ విఱిగి పారెడియట్టివీరిడియోరిపులాల। తఱి శరణు చొరరో దండాలువెట్టరో॥

చ॥ వీడె వచ్చె గృష్ణుడిదె వేయరో కైదువులు। కాగినపోట్లు రాగీ కదియకురో।
పోడిమితో భీతివాయ పూరి నోళ్ళ గరవరో। ఆడువార మనుకోరో ఆతడు దడవడు॥

చ॥ గోవిందుడు దాడివచ్చె గునుకుచు బారరో। కావు మని మెడల బాగలువేయరో।
వేవేగ బిడ్డల బేర్లు విభునికి బెట్టరో। వో వో యెంగిలికి జేతు లొగ్గరో రక్షించీని॥

చ॥ మొత్తీ శ్రీవేంకటేశుడు మూలలకు దాగరో। వొత్తిలి పంతములిచ్చి మీరోడగదరో।
హత్తి మీతలలు విరియగబోసుకొనరో। బొత్తుగా మిమ్ము గెలిచె బొగడరో మెచ్చీని॥